
కల్వకుర్తి: నివాళులర్పిస్తున్న వివిధ సంఘాలు, పార్టీల నాయకులు


యాచారం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ నేతలు


తుర్కయంజాల్: జయంతి వేడుకలో డీసీసీ వైస్ చైర్మన్ సత్తయ్య

యువతకు ఆదర్శం

అంబేడ్కర్ జయంతి వేడుకలను కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, వివిధ యువజన సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పించారు. పలుచోట్ల అన్నదానాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. బాబా సాహెబ్ అంబేడ్కర్ నేటి యువతకు ఆదర్శం అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్


ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో..


ఇబ్రహీంపట్నం: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, నాయకులు


ఆమనగల్లు: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


అబ్దుల్లాపూర్‌మెట్: అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్ వెంకటేశ్


మంచాల: జయంతి వేడుకలో ఎంపీపీ నర్మద తదితరులు


తలకొండపల్లి: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపీపీ నిర్మల


ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌లో..

నిఖిత కుటుంబాన్ని ఆదుకోవాలి

ఎమ్మార్పీఎస్


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ జిల్లా మున్ననూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన నిఖిత మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ ఈనెల 16న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో అచ్చంపేట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం చలో అచ్చంపేట పోస్టర్లను వారు ఆవిష్కరించారు. నిఖిత కుటుంబ సభ్యులకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, కేసును తప్పుదోవ పట్టించిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని, నిఖిత మృతికి కారణమైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మైసయ్య, సుదర్శన్, అమర్‌నాథ్, రమేశ్, ఇమ్మాన్యుయెల్, ప్రవీన్, శివ, గోపి తదితరులు పాల్గొన్నారు.

తట్టిఅన్నారంలో చలివేంద్రం ప్రారంభం

హయత్‌నగర్: ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుల స్వప్న అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆమె మున్సిపాలిటీలోని పలు గ్రామాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు. వైస్ చైర్‌పర్సన్ సంపూర్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న స్వప్న

యువత రక్తదానం చేయాలి

లియో క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు రాజేశ్


రక్తదానం చేస్తున్న యువకులు

కడ్తాల్: ప్రమాదాలు జరిగిన సమయంలో చాలా మంది క్షతగాత్రులకు సమయానికి రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని.. రక్తదానం చేసి అలాంటివారి జీవితాలను నిలబెట్టాలని లియో క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు క్యామ రాజేశ్ అన్నారు. మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలో.. పూలే–అంబేడ్కర్ మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం లియోక్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో జైభీమ్ భారత్ అసోసియేషన్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్యవంతులైన యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. శిబిరంలో 110 మంది యువకులు రక్తదానం చేశారు. సర్పంచ్ కృష్ణయ్య, లియో క్లబ్ ఉపాధ్యక్షుడు భానుకిరన్, కార్యదర్శి తరుణ్, జైభీమ్ భారత్ యూత్ అధ్యక్షుడు శ్రీరామ్, మాజీ సర్పంచ్ నరేందర్, నరేశ్, మల్లేశ్, సుధాకర్, రాజు, మల్లేశ్, శ్రీకాంత్, నందు తదితరులు ఉన్నారు.

శ్రీనివాస్‌గుప్తాకు సన్మానం

ఆమనగల్లు: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శిగా ఎన్నికైన జూలురి శ్రీనివాస్‌గుప్తాను ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో రాష్ట్ర కార్యదర్శిగా మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గుప్త 280 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో శ్రీనివాస్‌గుప్తాను శుక్రవారం సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త సన్మానించారు.


శ్రీనివాస్‌గుప్తాను సన్మానిస్తున్న వెంకటేశ్

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

యాచారం: మంత్రి సబితారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి శనివారం యాచారం మండలంలో నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

బల్సులపల్లిలో ఉచిత వైద్య శిబిరం

తలకొండపల్లి: మండల పరిధిలోని బల్సులపల్లిలో శుక్రవారం ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 206 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, గౌడసంఘం కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ అశోక్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ దాసునాయక్, నాయకులు..దశరథ్‌నాయక్, బాలకృష్ణానాయక్, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో ఇఫ్తార్ విందు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం సాయంత్రం స్థానిక జామై మసీదు కమిటీ అధ్యక్షుడు మహ్మద్ మాసూం ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. స్థానిక పట్టణంలోని వివిధ మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలు పెద్ద సంఖ్యలో ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఇఫ్తార్‌విందులు మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గౌస్, ఖాదర్‌ఖాద్రీ, ఆమనగల్లు ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ అనురాధ, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ నిట్టె నారాయణ, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్జున్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కడ్తాల్: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ప్రపంచంలోనే అతి ఎత్తైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ చిత్రపటంతో పాటు, అంబేడ్కర్ చిత్రపటాలకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు శుక్రవారం క్షీరాభిషేకం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహావిష్కరణ పట్ల నేతలు హర్షం వ్యక్తం చేశారు. దళితబంధు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్, వైస్ ఎంపీపీ ఆనంద్, ఉప సర్పంచ్ రామకృష్ణ, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వీరయ్య, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు, వార్డుసభ్యులు భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, చందోజీ, భిక్షపతి, మహేశ్, గణేశ్, వెంకటయ్యగౌడ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.